www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -50 మంగళవారం 20 మే 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## నల్లమల అభివృద్ధికి

# ప్రత్యేక కృషి

- నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ
- గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు
- రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు
- ఇందిర సౌర గిరిజల వికాసం' పథకం ప్రారంభం
- నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సీఎం రేవంత్



**అమ్రాబాద్,మే19ప్రజావినికిడి:** నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ. 12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే**మిగతాది 2లో...**

## భారత్ ఏమైనా

# ధర్మసత్రమా?



- 140 కోట్లమందితో అవస్త పడుతున్నాం...
- : శ్రీలంక వ్యక్తికి సుప్రీంకోర్టు ఘాటు ప్రశ్న
- శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు
- భారత్ ప్రపంచ శరణార్థులకు ధర్మశాల కాదని స్పష్టం
- జనాభాతో మేమే సతమతమవుతున్నామన్న జస్టిస్ దత్తా
- ఆర్టికల్ 19 హక్కులు కేవలం భారత పౌరులకేనని ఉద్ఘాటన

**'ముంబై, మే19ప్రజావినికిడి:**
'ప్రపంచంలోని శరణార్థులందరికీ ఆశ్రయం కల్పించడానికి భారతదేశం ఏమీ ధర్మసత్రం కాదు. ఇప్పటికే 140 కోట్ల జనాభాతో మేం ఇబ్బందులు పడుతున్నాం. విదేశీ పౌరులందరినీ చేర్చుకోవడానికి ఇది ధర్మశాల కాదు," అంటూ సుప్రీంకోర్టు ఓ శ్రీలంక జాతీయుడిపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తనకు ఆశ్రయం కల్పించాలంటూ సదరు వ్యక్తి పెట్టుకున్న పిటిషన్‌ను శుక్రవారం కొట్టివేసింది. ఈ దేశంలో స్థిర నివాసం కల్పించాలనే హక్కు మీకెక్కడిదని ఘాటుగా ప్రశ్నించింది. జస్టిస్ దిపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీలంకలో ఒకప్పుడు క్రియాశీలంగా ఉన్న లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై 2015లో సదరు శ్రీలంక జాతీయుడిని భారత్ లో అరెస్టు చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం (%ఖ్వూూూ%) కింద 2018లో ట్రయల్ కోర్టు అతడిని దోషిగా నిర్ధారించి, పదేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, 2022లో మద్రాస్ హైకోర్టు ఈ శిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్షాకాలం పూర్తయ్యాక దేశం విడిచి వెళ్లాలని, అప్పటివరకు శరణార్థుల శిబిరంలో ఉండాలని ఆదేశించింది.

## మళ్లీ కోవిడ్ కలకలం

- నటి శిల్పా శిరోద్కర్‌కు పాజిటివ్



**ముంబై, మే19ప్రజావినికిడి:** కొత్తగా మరోమారు కోవిడ్ విజృంభిస్తోందన్న వార్తల నేపథ్యంలో తాజాగా కోవిడ్ ఆందోళన కలిగిస్తో ంది. తాను కొవిడ్ బారిన పడినట్టు బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా **మిగతాది 2లో...**

## 12 మంది పాక్ ఏజెంట్లు అరెస్ట్



**న్యూఢిల్లీ,మే19ప్రజావినికిడి:** దేశంలో ఇప్పటికీ దాదాపు డజన్‌కు పైగా రహస్య ఏజెంట్లు వివిధ ప్రాంతాలలో పట్టుబడ్డారు. పాకిస్థాన్‌కు కీలక సైనిక రహస్య సమాచారం చేరవేతల అభియోగాలతో , ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో పట్టుబడ్డ దారిలో ట్రావెటర్ యూ ట్యూబర్ జ్యోతి, ఇతరులు అనేకులు ఇప్పటి వరకూ అరెస్టు అయ్యి ఇంటరాగేషన్‌లను ఎదుర్కొంటున్నారు. పాకిస్థాన్ ఇరుగుపొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లకు చెందిన వారే ఈ పట్టుబడ్డవారిలో ఉన్నారని అధికారిక ప్రకటనలతో వెల్లడైంది. పహల్గాం ఉగ్రదాడి, తరువాత ఆపరేషన్ సిందూర దశల్లో ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో ఏజెంట్లను అరెస్టు చేశారు. పంజాబ్‌నుంచి ఆరుగురు, హర్యానా నుంచి ఐదుగురు , యుపి నుంచి ఒక్కరు పట్టుబ డ్డారు. పలు రకాలుగా పొరుగుదేశం ప్రోద్భ లాలకు లొంగి వీరు రహస్య సమాచారం తెలియ చేసినట్లు, కొందరు తాము ఏమి చేస్తున్నామనేది తెలియని దశలో ఏజెంట్లుగా మారినట్లు వెల్లడైంది. పాకిస్థాన్ ఇంటలిజెన్స ఆపరేటివ్స్ (పిఐఒ)లకు కీలక సమాచారం వెల్లడించడం వీరి డ్యూటీగా మారింది. పూర్తి స్థాయి దర్యాప్తుల తరువాత ఈ డజన్ మంది ఏ మేరకు సమాచారం ఏ స్థాయిల్లో లోగుట్టు అందించారనేది వెల్లడి కానుంది. ప్రత్యేకించి పాక్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ ఆపరేషన్ క్రమంలోనే భారతీయులు అనేకులు పాక్ ఏజెంట్లు అయినట్లు తెలిసింది. ఎక్కువగా భారత భద్రతా సంస్థలతో సంబంధాలు ఉన్న యువతను విద్యాధికులను నిరుద్యోగులను ఎంచుకుని వారికి భారీ స్థాయి ధనం , ఇతరత్రా విలాసాలకు అలవాటు చేసి ఈ విషవలయంలోకి దింపినట్లు గుర్తించారు.



ఆందాల పోటీలకు రూ.300 కోట్లు...

## పుష్కరాలకు

# రూ.35 కోట్లా ...?

- రేవంత్‌ను నిలదీసిన బండి సంజయ్

కాళేశ్వరం:మే 19: సరస్వతి పుష్కరాల సందర్భంగా గోదావరి, ప్రాణహిత, అంతర్వాహినిగా సరస్వతి కలయికతో ప్రఖ్యాతిగాంచిన త్రివేణి సంగమంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేడు పుణ్యస్నానం చేశారు. అనంతరం ముక్తేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన **మిగతాది 2లో...**

## డిక్లరేషన్లు కాదు..

# డెడికేషన్ కావాలి

- గతంలో ప్రకటించిన డిక్లరేషన్లు ఏమయ్యాయి
- కాంగ్రెస్ నల్లమల డిక్లరేషన్‌పై హరీష్ విమర్శలు



**హైదరాబాద్,మే19ప్రజావినికిడి:** ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట డంబాచారమని సెటైర్ వేశారు. తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టు-కున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడిక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బందించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే **మిగతాది 2లో...**

## కబ్జాదారుల పీడ వదిలించిన

# హైడ్రా

- డైమండ్ ఎస్టేట్ లే ఔట్‌లో ఆక్రమణల కూల్చివేత
- కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకున్న అధికారులు



2లో.

## మరో నాలుగు రోజులు వర్షాలు..



- ఉపరితల ఆవర్తన ప్రభావం
- తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు

**హైదరాబాద్,మే19ప్రజావినికిడి:** మరో నాలుగు రోజులపాటు తెలంగాణలో వర్షాలు కురియనున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు– తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు, **మిగతాది 2లో...**

## ఆందాల పోటీలకు రూ.300 కోట్లు... పుష్కరాలకు రూ.35 కోట్లా ...?

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడుతూ, 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కారాల స్నానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద పుష్కర పండగకు విడుదల చేసిన 35 కోట్ల రూపాయలు ఏర్పాట్లకు సరిపోవన్నారు. యూపీ రాష్ట్రంలో కుంభమేళా కు 50 కోట్ల మందికి బీజేపీ ప్రభుత్వం సరిపడ నిధులు విడుదల చేసి ఘనంగా నిర్వహించిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. పుష్కరాలను కుంభమేళ తరహాలో కోట్లాది మందిని తరలించి ఘనంగా నిర్వహించే వాళ్ళమని చెప్పారు. అందాల పోటీలకు రూ. 300 కోట్లు విడుదల చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్యాత్మికతకు రూ. 35 కోట్లు వెచ్చించడం ఏంటి? అని ప్రశ్నించారు.పుష్కరాలను ఈ ప్రాంతానికి పరిమితి చేయడం పద్ధతి కాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. వచ్చే పుష్కరాలకు ఎక్కువ బడ్జెట్ విడుదల చేసి ఘనంగా నిర్వహించాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంతో కాళేశ్వరానికి చెడ్డపేరు వచ్చిందని.. పుష్కరాలతోనైన మంచి పేరు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ముక్తీశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి గత ప్రభుత్వం కోట్లు వెచ్చించిన నిధులు విడుదల చేయలేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన రూ. 200 కోట్ల హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## మళ్లీ కోవిడ్ కలకలం

(మొదటి పేజీ తరువాయి)

పోస్టు పెట్టారు. జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని అభిమానులకు విజ్ఞప్తి చేశారు. శిల్ప త్వరగా కోలు కోవాలని పలువురు అభిమానులు, నెటిజన్లు కామెంట్లు-పెడుతున్నారు. 'కొవిడ్ జర్నీ మళ్లీ మొదలైందా?' అంటూ సందేహం వ్యక్తం చేస్తు న్నారు. సింగపూర్, హాంకాంగ్, థాయ్‌లాండ్.. తదితర దేశాల్లో ఇటీ-వల కొవిడ్ కొత్త కేసులు ఎక్కువగా నమోదు కావడం గమనార్హం.మహేశ్‌బాబు సతీమణి నమత్రా శిరోద్కర్ సోదరి శిల్పా శిరోద్కర్. ఈ బాలీవుడ్ నటి 'బ్రహ్మ' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టారు. పలు హిందీ సీరియళ్ల లో కీలక పాత్రలు పోషించిన ఆమె 'బిగ్‌బాస్ 18' (హిందీ) కంటెస్టెంట్‌గా అందరికీ పరిచయం. ఇదిలావుంటే క్రికెటలర్ ట్రావిస్ హెడ్ కూడా కోవిడ్ బారిన పడ్డట్లు వార్తలు వస్తున్నాయి.

## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు

**హైదరాబాద్,మే19ప్రజావినికిడి:** కాళేశ్వరం ప్రాజెక్టు విఆరణ కమిషన్ గడువును ప్రభుత్వం మరోమారు పొడిగించింది. కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు- గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీ-వల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది. వారి నుంచి అఫిడవిట్లు- తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

## ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు

- ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా..?
- సిఎం రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,మే19ప్రజావినికిడి:** అందాల పోటీలకే కాదు సామాన్య ప్రజలకు కడా రక్షణ కల్పించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ ఫైరయ్యారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చు.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సోమవారం అగ్ని ప్రమాద ప్రదేశానికి వెళ్లి కెటిఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కుటుంబంలో జరిగిన విషాద ఘటన ఇంకొకరికి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటు-ంబ సభ్యులను కోల్పోయాం అని బాధితులు చెప్తున్నారని అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటు-ంబాలకు రూ.5 లక్షలు కాదు.. రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. కాగా, ఈ ప్రమాదంపై స్పందించిన ప్రభుత్వం.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటించారు.

## నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చానని గుర్తు చేశారు. నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్న బియ్యం అందుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల కోసం రూ.60వేల కోట్లు- ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. గతంలో వరి వేస్తే ఉరే అని ఆనాడు అన్నారు.. ఆ దొర మాత్రం వందల ఎకరాల్లో వరి వేసుకున్నారు.. మీరు వరి పండిస్తే బోనస్ ఇస్తామని మేము చెప్తున్నాం.. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎవరూ తినేవారు కాదు.. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నాం. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో మనమే నంబర్ వన్ అని కేంద్రం చెప్పింది.. శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నాం.. రాష్ట్ర ఆదాయంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే చెప్పింది.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం రూ.60 వేల కోట్లు- ఖర్చు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటా. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటున్నా. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారు. ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయి. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తాం. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం అన్నారు. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ వచ్చింది. ఆమె గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేశారు. 50 ఏళ్ల తర్వాత ఇందిరాగాంధీ పేరు చెప్పుకొంటున్నాం. దేశానికి స్వేచ్ఛనిచ్చిందే కాంగ్రెస్. అందరికీ భూములు ఇచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది మా పార్టీ నినాదం. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ ఉంటు ందని రేవంత్ అన్నారు. అనంతరం సతీమణితో సహా సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ సీఎం దంపతులు, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభాపతి గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, సీతక్క పాల్గొన్నారు.

## భారత్ ఏమైనా ధర్మసత్రమా?

(మొదటి పేజీ తరువాయి) దీంతో, సదరు శ్రీలంక తమిళ జాతీయుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తాను వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తనకు ప్రాణహాని ఉందని, తన భార్యాపిల్లలు ఇక్కడే స్థిరపడ్డారని తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. శిక్ష పూర్తయి దాదాపు మూడేళ్లు కావస్తున్నా తనను ఇంకా నిర్బంధంలోనే ఉంచారని, దేశం నుంచి పంపించే ప్రక్రియ కూడా ప్రారంభించలేదని వాపోయాడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ), ఆర్టికల్ 19 (ప్రాథమిక హక్కులు - వాక్ స్వాతంత్ర్యం, సంచార స్వేచ్ఛ వంటివి) కింద తమకు హక్కులున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు.

పిటిషనర్ వాదనలపై జస్టిస్ దత్తా తీవ్రంగా స్పందించారు. "భారత్ ధర్మసత్రం కాదు" అని వ్యాఖ్యానించారు. పిటిషనర్‌ను చట్ట ప్రకారమే నిర్బంధంలోకి తీసుకున్నారని, కాబట్టి ఆర్టికల్ 21 ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. ఆర్టికల్ 19 హక్కులు కేవలం భారత పౌరులకు మాత్రమే వర్తిస్తాయని తేల్చిచెప్పారు. "ఇక్కడ స్థిరపడటానికి మీకేం హక్కు ఉంది?" అని కోర్టు సూటిగా ప్రశ్నించింది.తాను శరణార్థినని, శ్రీలంకలో తన ప్రాణాలకు ముప్పు ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది పదేపదే విన్నవించినప్పటికీ, ధర్మాసనం అంగీకరించలేదు. "భారతదేశం మీ కోసం ఎదురుచూడటం లేదు. మీరు కోరుకుంటే మరో దేశానికి వెళ్లవచ్చు" అని సూచిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. చట్టప్రకారం నిర్దేశించిన ప్రక్రియ పూర్తయిన తర్వాత పిటిషనర్‌ను శ్రీలంకకు పంపించాలని అధికారులను ఆదేశించింది.

## కబ్జాదారుల పీడ వదిలించిన హైడ్రా

- డైమండ్ ఎస్టేట్ లే ఔట్‌లో ఆక్రమణల కూల్చివేత
- కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకున్న అధికారులు



**హైదరాబాద్,మే19ప్రజావినికిడి:** భాగ్యనగరంలో మరోసారి హైడ్రా కూల్చివేతలు కొనసాగాయి. హైదర్‌నగర్ లో ఉద్రిక్తతల నడుమ హైడ్రా కూల్చివేతలు జరిగాయి. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేసారు. దీంతో స్థానికులు, హైడ్రా సిబ్బందికి వాగ్వాదం నెలకొంది. హైదర్‌నగర్‌లో భారీగా పోలీసులు మోహరించారు. కూకట్‌పల్లి పరిధి హైదర్‌నగర్‌లోని డైమండ్ ఎస్టేట్ లేఅవుట్‌ను ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. ఇక్కడ ప్లాట్లను కొనుగోలు చేసిన 79 మంది బాధితులకు న్యాయం చేసింది. గత సంవత్సరం సెప్టెంబర్‌లో 79 మంది బాధితులకు ఈ స్థలం చెందుతుందని హైకోర్టు తీర్పునిచ్చింది. అయినా కబ్జాదారులు స్థలాన్ని ఖాళీ చేయకపోవడంతో బాధితులంతా హైడ్రాకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ప్లాట్‌లోని యజమానులను కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. సోమవారం తెల్లవారుజాము నుంచి హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైదర్‌నగర్‌లో కూల్చివేతలు చేస్తోంది. దాదాపు 20 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదానికి హైడ్రా పరిష్కారం చూపినట్లు తెలుస్తోంది. తొమ్మిదిన్నర ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 79 మంది ప్లాట్ల ఓనర్లు హైడ్రాకు మద్దతు తెలిపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా హైదర్‌నగర్‌లో ఈ స్థలాన్ని ఆక్రమించి పార్కింగ్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి. ఓ ప్రైవేటు- వ్యక్తి ఈ ఆక్రమణలకు పాల్పడటంతో ఆ స్థలం యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. దాదాపు 20 ఏళ్లుగా బాధితులు పోరాటం చేస్తున్నారు. చివరకు హైకోర్టు ఆదేశాలతో హైడ్రా రంగంలోకి దిగింది. ఈ భూమికి సంబంధించి ఎనిమిది నెలల క్రితమే తీర్పు వచ్చినప్పటికీ ప్రైవేటు వ్యక్తి ఖాళీ చేయకపోవడంతో హైడ్రా రంగ ప్రవేశం చేసి కూల్చివేతలు చేపట్టింది. హైదర్‌నగర్ నుంచి మియాపూర్ వెళ్లే మార్గంలో కూల్చివేతలు కొనసాగాయి. చుట్టూ షెడ్లను నిర్మించి అక్రమ పార్కింగ్ ఏర్పాటు- చేశారు. ఈ స్థలం అంతా కూడా హెచ్ఎండీఏ లే అవుట్‌కు చెందినది. ఈ విషయాన్ని హైడ్రా నిర్ధారించింది. హైడ్రా చీఫ్ రంగనాథ్ ఇటీవల హైదర్‌నగర్‌లో ఆక్రమణలకు గురైన స్థలం వద్దకు వచ్చి పరిశీలించారు. డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాత హైడ్రా సిబ్బంది ఈరోజు నేరుగా కూల్చివేతలు చేపట్టింది. కూల్చివేతల సమయంలో ఈ స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తి హైడ్రా సిబ్బందిని అడ్డుకునేందుకు యత్నించాడు. అతడిని వెంటనే అదుపులోకి తీసుకుని కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. హైడ్రాకు సంబంధించిన వందలాది మంది సిబ్బందితో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. జేసీబీల సహాయంతో పెద్ద ఎత్తున కూల్చివేతలు చేబడుతోంది.ఇటీవల కాలంలో హైడ్రా పోలీస్‌స్టేషన్ ఓపెన్ చేసిన తర్వాత మరింత దూకుడు పెంచింది. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయనే దానిపై తమ దృష్టికి వస్తే ఫిర్యాదులను స్వీకరించి విచారణ జరిపిన తర్వాత చర్యలు తీసుకుంటామని హైడ్రా చీఫ్ రంగనాథ్ చెబుతున్నారు. కూకట్‌పల్లి మండలం హైదర్‌నగర్ డివిజన్‌లోని సర్వే నెంబర్ 145లో 9 ఎకరాల 27 గుంటల స్థలంలో డైమండ్ ఎస్టేట్స్ లేఅవుట్ విస్తరించింది. ఇందులో మధ్యతరగతి ప్రజలు 79 మంది 2000 సంవత్సరంలో ప్లాట్లు- కొనుగోలు చేశారు. అనంతరం ఆ స్థలం తనదని శివ దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి మరి కొంతమందితో కలిసి ఆక్రమణకు పాల్పడ్డాడు. అనంతరం ప్లాట్ల యజమానులను స్థలంలోకి రాకుండా హైకోర్టు నుంచి స్టే తీసుకువచ్చారు. దీంతో బాధితులందరూ కోర్టుకు వెళ్లి 2024 సెప్టెంబర్‌లో స్థలాలను దక్కించుకున్నారు. న్యాయస్థానం ప్లాట్ల యజమానులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా కబ్జాదారులు స్థలాన్ని ఖాళీ చేయలేదు. బాధితులను లేఅవుట్‌లోకి రాకుండా అడ్డుకున్నారు. హైడ్రా సోమవారం ఉదయం భారీ పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాల తొలగింపు చేపట్టింది.యజమానులు హర్షం వ్యక్తం చేస్తూ హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మరో నాలుగు రోజులు వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్స్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశముంది. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతం లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. మరోవైపు అంచనా వేసిన సమయానికంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది.

## డిక్లరేషన్లు కాదు..డెడికేషన్ కావాలి

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టు-కున్న ఆవేశం తప్ప, కం-టె-ంట్ లేదు, కాం-టె-స్ట్ లేదని అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదని విమర్శించారు. అలవా-టైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడని అన్నారు. తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని డబ్బా కొట్టు-కున్నడని చెప్పారు. అవును రేవంత్ రెడ్డి గారూ.. మీ అసమర్థ పాలనలో అమలు కాని హామీలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారు అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటు-న్నందుకు.. కల్లాల దగ్గర పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టు-కుంటు-న్నందుకు.. వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటు-న్నందుకు రైతులు.. మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు.. కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు.. మీరిస్తామన్న స్కూటీ-ల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు.. పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని అన్నారు. విద్యాభరోసా కింద ఇస్తామన్న 5 లక్షల కార్డు కోసం విద్యార్థులు.. ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటు-తున్నారని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటు-న్నారని చెప్పారు. ఇంకా పింఛన్లు పెంచుతలేవని అవ్వాతాతలు, దివ్యాంగులు, నిస్సహాయులు.. డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల కోసం ఉద్యోగులు, రి-టైర్డ్ ఉద్యోగులు.. తమను ఎప్పుడు ప్రభుత్వంలో విలీనం చేస్తారా అని ఆర్టీసీ కార్మికులు నిత్యం నిన్నే తలుచుకుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి అతిశయోక్తులు ఎట్లా ఉంటాయంటే, అమాస నాడు పున్నమి వెన్నల అనగలడని హరీశ్‌రావు సె-టైర్ వేశారు. ఓవైపు నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటే, నిరుద్యోగులే నోటిఫికేషన్లు వద్దంటు-న్నారని తుపాకీ రాముని డైలాగులు పేలుస్తూ కామెడీ చేస్తున్నడని అన్నారు. దేశాలు తిరిగి తెచ్చామని ప్రచారం చేసుకుంటు-న్న పెట్టు-బడుల వ్యవహారం ఎట్లుందంటే, సచ్చిపోయిన బర్రె పగిలి పోయిన కుండెడు పాలు ఇచ్చిందన్న చందంగా ఉందన్నారు. అసలు ఆరు గ్యారెంటీల ఊసెత్తడమే మానేసిండు. ఇంతకన్నా మోసం, దగా ఇంకేం ఉంటుందని మండిపడ్డారు. గుడ్డిలో మెల్ల అన్నట్లు రాష్ట్రం దివాలా, దివాలా అన్న పాట మాత్రం పాడలేదు. నెంబర్ వన్ రాష్ట్రం అని మాట మార్చిండు అన్నారు. రేవంత్ రెడ్డి రంగులు మార్చే తీరును చూసి నల్లమల అడవుల్లోని ఊసరవెల్లులు కూడా నివ్వెరపోతున్నాయని విమర్శించారు.

## నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

- గిరిజనుల జీవితల్లో వెలుగులు నింపేది
- వెయ్యికోట్లతో రాజీవ్ యువవికాస్ ప్రారంభం: డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

**అమ్రాబాద్,మే19ప్రజావినికిడి:** భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ- సీఎం ప్రసంగించారు. నల్లమల డిక్లరేషన్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..సంక్షేమం కోసం తెచ్చిన గొప్ప కార్యక్రమం ఇదని, అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం..ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు. రూ.వెయ్యి కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభి స్తున్నామని, జూన్ 2 న రాజీవ్ యువ వికాసం పత్రాలు కూడా ఇస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవాడిదే భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. నల్లమల డిక్లరేషన్‌ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు ఫలితాలు అందిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రారంభం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు.. దేశంలోనే గర్వించదగిన గొప్ప కార్యక్రమమని కొనియాడారు. జూన్ 2న గిరిజన యువతకు రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం ద్వారా 1000 కోట్లు మంజూరు చేయబోతు న్నామని తీపి కబురు చెప్పారు. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టు-కొని కాపాడుకోండని పిలుపునిచ్చారు.. ఇందిరా జల వికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్ క్యాబినెట్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని నల్లమల్ల సాక్షిగా మాట ఇచ్చారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఓ ఉమ్మడి కుటుంబాన్ని, అద్భుతమైన సమాజాన్ని నిర్మించ బోతున్నామని తెలిపారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 20 మే 2025

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు

## భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత.. అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య...

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
మహా మనిషి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియా అంబేద్కర్ ఎస్సీ కాలనీ సెంటర్లో ఇండస్ట్రియల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ,కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అమరజీవి,ధన్యజీవి అని కొనియాడారు. చిన్నతనం నుంచి సేవా తత్పరత, కులమతాలకు అతీతంగా మనుషులందరూ సమానమే అని గ్రహించి పీడిత తాడిత ప్రజానీకానికి అండగా నిలబడిన మహా మనిషి సుందరయ్య అన్నారు.పేరులోని రెడ్డి అనే



అగ్రకులాన్ని సూచించే పదాన్ని తొలగించి అందరివాడు సుందరయ్యగా గుర్తింపు పొందారన్నారు. విద్యార్థి దశ నుంచే భారత స్వాతంత్ర సంగ్రామంలో చురుకుగా పాల్గొన్నారు అని అన్నారు.ఆర్థిక సమానతలు లేని సమాజం కోసం కమ్యూనిస్టు ఉద్యమంలో చురుకైన పాత్ర వహించి అనేక పోరాటాలు నిర్వహించి పీడిత,తాడిత ప్రజానీకం యొక్క విముక్తి కోసం అహర్నిశలు పోరాడారన్నారు. భారతదేశంలోని ప్రస్తుత పరిస్థితుల్లో కామ్రేడ్ సుందరయ్య లాంటి నాయకత్వం అవసరం ఎంతో ఉందన్నారు. సుందరయ్యవిప్లవపథం మార్గదర్శకంగా అందరూ విప్లవస్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అదే ఆయనకి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ ఏరియా నాయకులు ఎన్ యాదయ్య,కే ఆంజనేయులు,టి. రాంబాబు,కే వెంకటయ్య,బి రాజు, కే దశరథ్,మున్సిపల్ యూనియన్ నాయకులు ఎం నరసింహ, ఎన్.దుర్గయ్య,కే వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి కే లో ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ..

## సుందరయ్య పోరాటాలు నేటికి ఆచరణీయం.. -ప్రొఫెసర్ చమల్ లాల్..

**ప్రజావినికిడి, (ముషీరాబాద్):**
పుచ్చలపల్లి సుందరయ్య గొప్ప పోరాట యోధుడు, ఆయన పోరాటాలు నేటికి ఆచరణీయం అని జె ఎన్ యూ రిటైర్డ్ ప్రొఫెసర్ చమల్ లాల్ అన్నారు. సోమవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రముఖ కమ్యూనిస్టు యోధులు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా నేటి రాజకీయాలు భగత్ సింగ్ ప్రాసంగిక అనే అంశం పై సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ప్రొఫెసర్ చమల్ లాల్ మాట్లాడుతూ, పుచ్చలపల్లి సుందరయ్య రాసిన వీర తెలంగాణ విప్లవ పోరాటం గుణపాఠం అనే పుస్తకాన్ని చదివానన్నారు. అలాంటి గొప్ప పోరాట యోధుల్లో మద్దుం మోహిన్ ద్దీన్ ఒకరని కొనియాడారు.లాటిన్ అమెరికా ప్రతిబింబంగా చేగువేరా ను ఎలా చూస్తారో దక్షిణ ఏసీయా కు భగత్ సింగ్ విప్లవతారగా ప్రకాశిస్తారని అన్నారు. గొప్ప విరోచితమైన విప్లవకారుడు ఆలోచనపరుడు సిద్ధాంతపరమైన వ్యక్తి అని కొనియాడారు. 1970లో మొదటి సారిగా భగత్ సింగ్ రచనలు వచ్చాక మరో కోణంలో కూడా ఆయన గురించి ఆలోచించడం జరిందన్నారు. ప్రపంచంలో గొప్ప విప్లకారుడిగా గుర్తింపు పొందారని తనకు









చిన్నతనంలోనే ఉరిశిక్షను పొందాడని అన్నారు.తనను ఉరి తీసే ముందు లెనిన్ రచనను చదువుతూ విప్లవాలను ఉద్భృతం చేసే ప్రపంచ యువత లెనిన్ రచనలు చదవాలని సూచించారని అన్నారు.ఉన్నతమైన స్వాతంత్ర సమరయోధుల కుటుంబంలో పుట్టిన భగత్ సింగ్ రచనలు చూస్తే ఆశ్చర్యం వేస్తుందని చిన్న వయస్సులోనే అంత పరిజ్ఞానం ఉన్న వ్యక్తి అని అన్నారు.భగత్ సింగ్ బాబాయి అజిత్ సింగ్ కూడా విప్లవ పోరాట యోధుడే నని గుర్తు చేశారు.బ్రిటిష్ ప్రభుత్వం 24 ఏళ్లకే ఆయనను ఉరి తీసిందని అన్నారు. దేశంలో ఈ 15 ఏళ్ల కాలంలో అనర్థకరమైన పరిణమాలు చోటు చేసుకుంటున్నాయి అని అన్నారు.కరాచీ బేకరి పై దాడులతో పాటు ఓ అమరుడి అంతిమ యాత్రలో పాకిస్తాన్ రచయిత రాసిన పాటను వేసిన వారిపై దాడులు కూడా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.గదర్ పార్టీ స్పష్టమైన లౌకికవాదం కలిగిన పార్టీ అని అన్నారు. నాడు భగత్ సింగ్ నవజవాన్ సంస్థను స్థాపించి ఎక్కువ, తక్కువ,చిన్న,పెద్ద తేడా లేకుండా సమిష్టి భోజనం చేసేవారని అన్నారు.అనాగరిన వారి హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటికి స్ఫూర్తిదాయకం అన్నారు.ఎస్వీకే ట్రస్టు అధ్యక్షులు పి.వి. రాఘవులు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ఎస్వీకే కార్యదర్శి ఎస్. వినయ్ కుమార్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక ఐక్యతనే గ్రామాలకు శోభ

### మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ - వెలిజర్ల శివాలయాన్ని సందర్శించిన ఎంపీ డీకే అరుణ

### బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరు

### ఎంపీ డీకే అరుణ వెంట పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య తదితర నాయకులు





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఫరూక్నగర్ మండలంలోని గ్రామంలో ఆధ్యాత్మిక తత్వంతోనే గ్రామాల్లో ఐక్యత వెల్లివిరిస్తుందని, ఆధ్యాత్మిక ఐక్యతతోనే గ్రామాల్లో శోభ వెల్లివిరుస్తుందని, స్నేహభావం పెంపొందిస్తుందని పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరుక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామ బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ, గ్రామ శివాలయ దేవాలయ పునర్నిర్మాణం తదితర వేడుకలకు పాలమూరు పార్లమెంటు సభ్యులు డీకే అరుణ హాజరయ్యారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు డీకే అరుణతో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,అందే బాబయ్య, మాజీ జెడ్పిటిసి మచ్చ సుధాకర్ రావు,షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్,బిజెపి యువ నాయకులు వంశీకృష్ణ, మల్చలం మురళి,చెట్ల వెంకటేష్,మోహన్ సింగ్,శ్యాంసుందర్ రెడ్డి,కుడుముల బాలరాజ్,ఇస్నాటి శ్రీనివాస్,గిరిజన నాయకులు లష్కర్ నాయక్,రంగయ్య గౌడ్,ఎదిరా రాజు,బోయ అశోక్ మిద్దె గణేష్ మహేష్ అనిల్ కుమార్ గౌడ్ రాజు నాయక్ కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, గ్రామాలు శివాలయాన్ని పునర్నిర్మాణం చేయడం సంతోషకరమైన విషయమని గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన ఎంతో ముఖ్యమని తెలిపారు.గత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఈ గ్రామంలో భారతీయ జనతా పార్టీకి మంచి మెజార్టీ లభించిందని ఈ సందర్భంగా డీకే అరుణ ధన్యవాదాలు తెలిపారు.

# జాతీయ సెమినార్ నివేదికను సమర్పించిన కాకతీయ యూనివర్సిటీ అధ్యాపక బృందం

**వరంగల్/మే 19ప్రజావినికిడి**
మార్చి 21, 22 తేదీల్లో కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్రం అధ్యాపకుల బృందం జాతీయ సెమినార్ నిర్వహించిన సంగతి తెలిసిందే. సోమవారం సెమినార్ సంబంధిత సంకీర్ణ ప్రభుత్వాల ప్రాధాన్యత అనే అంశంపై రూపొందించిన నివేదిక, పుస్తకాలను ఐ సి ఎస్ ఎస్ ఆర్ ఎస్ ఆర్ సి హైదరాబాద్ కార్యాలయంలోని డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకృష్ణారెడ్డి లకు సమర్పించినట్లు కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్. సంకినేని వెంకటయ్య ఓ ప్రకటన ద్వారా తెలిపారు. వారు తెలిపిన ప్రకారం కృషి, పట్టుదలతో శ్రమించి 2 రోజులపాటు సెమినార్ నిర్వహించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కార్యచరణను పూర్తి చేసి, సంబంధిత నివేదికను



సమర్పించినందుకు కాకతీయ యూనివర్సిటీ అధ్యాపక బృందాన్ని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి అభినందించినట్లు పేర్కొన్నారు. రెండు రోజులపాటు నిర్వహించిన సెమినార్ విజయవంతం కావడానికి పూర్వ విద్యార్థులతో పాటు ప్రస్తుతం అధ్యాపక బృందం సహాయ సహకారంతోనే సాధ్యమైందని ప్రొఫెసర్ వెంకటయ్య అధ్యాపక బృందంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట డాక్టర్ గడ్డం కృష్ణయ్య బిఓయస్, డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజు, అంకిల శంకర్ స్కాలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని కలిసిన మైనారిటీ నాయకులు...



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ రుడా మేస్త్రి నగర్ నిరుపేద మైనారిటీ నాయకులు కైసర్ నగర్లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కొరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి విన్నపించగా సానుకూలంగా స్పందించి అతి త్వరలో అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మైనారిటీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్ ఇండియ దళిత సేన అధ్యక్షులు డా.అవిజే జేమ్స్,డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఎండి అజమ్,రహీమ్, ఖలీమ్,మైనారిటీ నాయకులు సుల్తాన్ మీర్జా,కయ్యుమ్, రాకేష్,ఆఫీజ్, ముస్తఫా,షాహిన్ బేగమ్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్...

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రామగుండం శ్రీనివాస్ కు రూ.44,000/-యండి. ముజీబ్ కు రూ.38,500/-రైక శేఖర్ గౌడ్ కు రూ.60,000/-ల చెక్కులు



అందజేశారు.అనంతరం పలు సమస్యలతో వచ్చిననియోజకవర్గంప్రజలనుకలిసిఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ,సిఎంఆర్ఆఫ్ ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా మేలు జరుగుతుందన్నారు.రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు,సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు,మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రోగుల సహాయకులకు అన్నదానం



**ప్రజావినికిడి, (నాంపల్లి):** అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా.సయ్యద్ మాజీదుల్లా హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 700 మంది పేద రోగుల సహాయకులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.పర్వతాలు, ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు,హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్,హైదరాబాద్ జిల్లా సభ్యుడు ముకీమ్ ఖురేషి,శ్రీధర్ నాయుడు,టీఎన్జీవో క్యాన్సర్ హాస్పిటల్ యూనిట్ అధ్యక్షుడు బి.శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, హైదరాబాద్ జిల్లా ఏపీఆర్ఓ మహ్మద్ వహీద్,మహ్మద్ ముస్తఫా షరీఫ్, మహ్మద్ హబీబ్ చావుష్, మహ్మద్ అబ్దుల్ ముస్తఫా పాల్గొన్నారు. కీర్తిశేషులైన తల్లిదండ్రుల పేరు మీద వివిధ ఈ కార్యక్రమాలు చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని వ్యక్తం చేస్తూ తన కుటుంబ సభ్యులు, స్నేహితులు,తోటి ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు డాక్టర్ ముజీబ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ మధ్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి,శ్రీ విరాట్ విశ్వకర్మ శివాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమం



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెన్నెల గడ్డ లో శ్రీ శ్రీ శ్రీ మధ్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి,శ్రీ విరాట్ విశ్వకర్మ శివాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ బి. కృష్ణమ చారీ, అధ్యక్షులు కె.శేఖర్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు జోగిని రాజు,ఆలయ జనరల్ సెక్రటరీ కే.సంతోష్ చారీ,జె.యాదగిరి చారీ,కె.జయగోపాల్ చారీ,జె.శ్రీనివాస్ చారీ,బి.శ్రీనివాస్ చారీ, బి.బాల్ చారీ, బ్రాహ్మయ్య,జె.విష్ణు చారీ,నార్లకాంటి ప్రతాప్,నార్లకాంటి దుర్గయ్య, చిత్తారి,చక్రి,అరవింద్, ఎశ్వంత్,సతీష్, అంజయ్య,వీరేశం,శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు..



ఈరోజు వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రసాదం ఉమారాణి విశ్వనాథం దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
మీ ఇరువురి దాంపత్యం ఇతరులకు ఆదర్శ ప్రాయంగా ఉండాలని కోరుకుంటున్నాము.
-మీ శ్రేయోభిలాషులు..

# కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలి

**స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కౌన్సిల్ జిల్లా మాజీ చైర్మన్,కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల**

**వెలిజర్ల గ్రామ వేడుకలకు హాజరైన విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్ ):**గ్రామాల్లో కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంతో పాటు ఐక్యతగా వర్ధిల్లాలని రంగారెడ్డి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కౌన్సిల్ జిల్లా మాజీ చైర్మన్,కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు పేర్కొన్నారు.ఫరూఖ్ నగర్ మండలంలోని వెలిజర్ల గ్రామంలో బొడ్రాయి పండుగ, శివాలయ పునర్నిర్మాణం ధ్వజస్తంభ ఏర్పాటు కార్యక్రమాలకు విశాల శ్రావణ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి ఆహ్వానం పలికి సన్మానం చేశారు. పూజల అనంతరం వారు మాట్లాడుతూ, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందిన నాడే గ్రామాల్లో శాంతి వాతావరం నెలకొంటుందని గ్రామం సర్వతముఖాభివృద్ధి చెందుతుందని వారు అభిప్రాయపడ్డారు. గ్రామ పండుగ కోసం తమన ఆహ్వానించినందుకు గ్రామ పెద్దలకు ప్రజలకు వారు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు హాజరయ్యారు.

# షాద్ నగర్ ఏసిపి ఎన్.సి రంగస్వామి బదిలీ..

**నూతన ఏసిపిగా లక్ష్మీనారాయణ..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి)ఎన్.సి రంగస్వామి బదిలీ అయ్యారు.సాధారణ బదిలీల లో భాగంగా రంగస్వామి రాష్ట్ర డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయనున్నారు. అదేవిధంగా రంగస్వామి స్థానంలో మహబూబ్ నగర్ సిసిఎస్ విభాగం లో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎస్ లక్ష్మీనారాయణ బాధ్యతలు చేపట్టనున్నారు. రంగస్వామి ఏసీపీగా దాదాపు రెండు సంవత్సరాలకు పైగా పైగా సేవలు అందించారు.

# ఐదువేల మంది లైసెన్స్డ్ సర్వేయర్లకు 10వేల దరఖాస్తులు..

**ఈనెల 26 నుంచి 2నెలల పాటు సర్వే ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ..**

**రెండు రోజుల్లో మూడు గ్రామాల్లో విలేజ్ మ్యాప్‌ల డిజిటలైజేషన్ కు శ్రీకారం..**

**రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
రాష్ట్రంలో భూపరిపాలనను మరింత మెరుగుపరచడానికి ఖచ్చితమైన భూ రికార్డులను రూపొందించడం ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.
భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాపును జతపరచడం తప్పనిసరి చేశామని ఈ విధానాన్ని వీలైనంత త్వరగా అమలులోకి తీసుకురావడానికి పెద్దసంఖ్యలో సర్వేయర్ల అవసరాన్ని గుర్తించడం జరిగిందన్నారు. ఇందుకోసం ఐదువేల మంది లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకానికి ఈ నెల 17వ తేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానించగా 10,031 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకంపై సోమవారం నాడు మంత్రి సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ, లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈనెల 26వ తేదీ నుంచి గచ్చిబౌలి లోని సర్వే ట్రైనింగ్ అకాడమీ ( %TALIM%) లో రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.
లైసెన్స్డ్ సర్వేయర్లను తీసుకోవడం వలన గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు భూ వివాదాలను పరిష్కరించాలన్న ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**డిజిటలైజేషన్ ఆఫ్ విలేజ్ మ్యాప్స్**

టిజిఆర్ఏసి తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్) ద్వారా సర్వే రికార్డులను (మ్యాపులు) డిజిటలైజేషన్ చేపడుతన్నామని మంత్రిగారు తెలిపారు. ప్రయోగాత్మకంగా నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని లింగాల గ్రామం, జగిత్యాల జిల్లా మాల్యాల మండలంలోని తక్కలపల్లి,ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని పెద్దకోరుకొండి మూడు గ్రామాలలో ఈ ప్రక్రియను రెండు రోజుల్లో ప్రారంభించబోతున్నామని తెలిపారు.
ఈడిజిటల్ మ్యాప్ లను ఎక్కడినుండైనా సులభంగా యాక్సెస్ చేయవచ్చని, మాన్యువల్ పద్ధతుల కంటే వేగంగా అలాగే తక్కువ ఖర్చుతో ఖచ్చితమైన సమాచారం పొందవచ్చన్నారు. డిజిటల్ మ్యాపింగ్ ద్వారా భూక్షేత్రాల పరిమాణం,ఆకృతి వంటి వివరాలు ఖచ్చితంగా పొందవచ్చన్నారు.
ప్రభుత్వ సేవల్లో పారదర్శకత పెరగడంతో పాటు మ్యుటేషన్ ప్రక్రియ వేగవంతం అవుతుందన్నారు. పునరుద్ధరణ భద్రత డిజిటల్ రూపంలో భద్రంగా నిల్వ చేయవచ్చు కాలానుగుణంగా అప్డేట్ చేయవచ్చు అని వివరించారు.



# మనోహర్ రెడ్డి కూతురు,కుమారుడి నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కందూరి మనోహర్ రెడ్డి కూతురు,కుమారుడి నూతన వస్త్రాలంకరణ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని,ఆ చిన్నారులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఫరక్ నగర్ మండలంలోని పీర్ల గూడ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త రమేష్ కూతురు సారి ఫంక్షన్లు పాల్గొనీ ఆ చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, అందే బాబయ్య,దేపల్లి అశోక్ గౌడ్,కమ్మరి భూపాల చారి,మోటే శ్రీనివాస్,హరి భూషణ్,అరవింద్ చారి,పిట్టల సురేష్,లక్ష్మీకాంత్ రెడ్డి,జె నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# 5364 ఇందిరమ్మ ఇండ్లకు రూ. 53.64 కోట్లు చెల్లింపు..

**ఇప్పటివరకు 20,104 ఇండ్ల గ్రౌండింగ్..రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇండ్లనిర్మాణ పనులు పూర్తయిన మేరకు ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బేస్ మెంట్ పూర్తిచేసుకున్న 1383 ఇండ్లకు,గోడలు పూర్తియిన 224 ఇండ్లకు సోమవారం నాడు 16.07 కోట్ల రూపాయిలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. మొత్తంగా ఇప్పటివరకు బేస్ మెంట్, గోడలు పూర్తిచేసుకున్న 5, 364 లబ్ధిదారులకు రూ,53.64 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు.సోమవారం నాడు జూమ్ మీటింగ్ ద్వారా లబ్ధిదారుల చెల్లింపులపై అధికారులతో సమీక్షించారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ కింద 47,335 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు. చేయగా ఇప్పటి వరకు 20,104 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని ఇందులో 5140 ఇండ్లు బేస్‌మెంట్,300 ఇండ్లు గోడల నిర్మాణం వరకు మరో పది ఇండ్లు శ్లాబ్‌ల వరకు పూర్తయ్యాయని తెలిపారు.మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా నాలుగు విడతల్లో లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలోనే జమ చేస్తున్నామని తెలిపారు. బేస్ మెంట్ పూర్తైన తర్వాత లక్ష రూపాయిలు, గోడలు పూర్తైన తర్వాత 1.25 లక్షల రూపాయిలు, శ్లాబ్ పూర్తిచేసుకున్న తర్వాత 1.75 లక్షల రూపాయిలు,ఇల్లు పూర్తైన తర్వాత మిగిలిన లక్ష రూపాయిలు విడుదల చేస్తామని వివరించారు. వానాకాలాన్ని దృష్టిలోపెట్టుకొని వీలైనంత త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తిజరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# దేవాలయాలను పునః నిర్మించుకుందాం..

## హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం..

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**

**వెలిజర్ల గ్రామంలో శివాలయం,రామాలయం,బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం పాల్గొన్న శ్రీవర్ధన్ రెడ్డి..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో శివాలయం,రామాలయం మరియు బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారితో పాటు యువమోర్చ రాష్ట్ర నాయకులు ప్యాట అశోక్,శ్రీనివాస్ చారి, దొడల వెంకటేష్ యాదవ్,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,బొడ్రాయి పండుగ గ్రామదేవతను (బొడ్రాయి) పూజించే ఒక సాంప్రదాయమని, బొడ్రాయి అనేది గ్రామం యొక్క పునాది రాయి అని,ఇది గ్రామం యొక్క సంక్షేమానికి చిహ్నంగా భావిస్తారని అన్నారు.దేవాలయాలను పునః నిర్మించుకుందామని,అదేవిదంగా హిందూ ధర్మన్ని పరిరక్షించుకోవాలని అన్నారు.ముఖ్యం గా యువత హిందూ ధర్మ రక్షణకై పాటు పడాలని అన్నారు.ఇంత గొప్ప కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న వెలిజర్ల గ్రామస్తులకు ఆ పరమ శివుని యొక్క కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని,అదేవిదంగా షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలందరూ పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో నరేష్,ముఖుందం గౌడ్,శంకర్ నాయక్, సాయి,సురేష్ శివ ప్రశాంత్ రెడ్డి, చంద్రకాంత్ (బబ్లు) సుధాకర్ నర్సింలు శ్రీనివాస్ తిరుపతయ్య రాజు దేవేందర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# మంత్రి సునీల్ లేని లోటు తిరనిది

## సంతాపం తెలిపిన తెలంగాణ బ్రాహ్మణ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు...



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** తెలంగాణ రాష్ట్ర సేవా సమితి రాష్ట్ర కోశాధికారి మంత్రి సునీల్ (55)తెల్లవారుజామున ఒంటిగంట ముప్పై నిమిషములకు గుండెపోటుతో మరణించారు.మంచి మనిషి నిగర్వి ఎంతో మందికి విద్య దానం చేసిన దాత శ్రీవైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ పేరిటఒక సంస్థను ఏర్పాటు చేసి దానికి అధ్యక్షులుగా పోచంపల్లి రమణా రావు,ప్రధాన కార్యదర్శిగా మంత్రి సునీల్ కోశాధికారిగా దేవులపల్లి రంగారావు ఉండి అనేక మంది పేద విద్యార్థులకు కాలేజీ ఫీజులు కట్టి చదివించారు.అలాంటి మిత్రుని కోల్పోవడం వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ కు,అలాగే తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి కి తీరని లోటు అని రమణా రావు అన్నారు.వారి కుటుంబ సభ్యులకు బ్రాహ్మణ సంఘ నాయకులు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు.వారి అంత్యక్రియలు 20వ తారీకు మంగళవారం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.వారి అన్న మంత్రి సుధీర్ అమెరికా నుండి రావాల్సి ఉండడంతో వారి అంతిమయాత్ర మంగళవారం 20వ తారీఖున నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ అంతిమయాత్రలో బ్రాహ్మణ సంఘాల నాయకులు పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని రమణారావు అన్నారు. పోచంపల్లి రమణారావు దేవులపల్లి రంగారావు, దేవులపల్లి అశోక్ కుమార్ దేవులపల్లి శేషగిరిరావు గూడ జయరాం, గూడరాజేశ్వరరావు, నర్స రఘు,అక్కిరాజు దుర్గాప్రసాద్,చెన్నూరి లక్ష్మీనరసింహారావు కానాల శ్యామ్ సుందర్ రావ్ తదితరులు కలిసి మంత్రి సునీల్ పార్థివ దేహానికి నివాళు లర్పించారు.

# మహాదేవపురం లో మహేష్ ఆటో మొబైల్స్ స్పేర్ పార్ట్స్ ప్రారంభం...



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోమహాదేవపురం లో రవి నారాయణ రెడ్డి నగర్ ఈస్ట్ వాస్తవ్యులు టెంపుల్ రమేష్ అల్లుడు ఈగ మహేష్ మహేష్ ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి వారితోపాటు బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ కార్పొరేటర్ కొలుకుల జగన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ ఈ కార్యక్రమంలో రావుల రాజు,శ్రీనివాస రెడ్డి, బొట్టు సంజీవరెడ్డి, నవాబ్ భాయి యాది రెడ్డి,వాసు, ఆంజనేయులు, నాగేష్,మూర్తి, జగదీశ్వర్ రెడ్డి, మెడికల్ కృష్ణ,రంజిత్, సోమేశ్ గురుస్వామి, భరత్,మురళీకృష్ణ, రెహమాన్,రవి, మంజునాథ్, జోగారావు, జాఫర్,జీవన్,మధు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మహేష్ ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్ ను ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని మహాదేవపురం వాసులు ఈగ మహేష్ మహేష్ ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు ఎన్నికలు నిర్వహించవద్దు ..

## ఎంపీ ఆర్.కృష్ణయ్య -42 బీసీ సంఘాల డిమాండ్..



**ప్రజావినికిడి, (నాంపల్లి):** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు ఎన్నికలు నిర్వహించవద్దని పార్లమెంట్ సభ్యులు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల సవాళ్లు, ప్రతి సవాళ్లతో సమస్యను పక్కదారి పట్టించొద్దని హితవు పలికారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో 14 బిసి సంఘాల సమావేశం బిసి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు.బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో బిల్లు పాస్ అయిన నేపథ్యంలో అమలు చేయాలని ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. దమ్ముంటే ఎన్నికలు జరుపాలని, ఎన్నికలకు వెళ్లాలని కోరడం బిఆర్ఎస్ పార్టీ ప్రయోజనాల కోసమేనని ఎద్దేవ చేశారు.ఈ విషయంలో ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం జరిపి నిపుణులతో చర్చించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే చేసిన వాగ్దానం ప్రకారం రిజర్వేషన్లు పెంపుపై జీవో అమలు చేసి ఎన్నికలు జరుపాలని డిమాండ్ చేశారు. సమాచార శాఖకు చీఫ్ కమిషనర్ తో సహా 5 కమిషనర్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇందులో ఏ ఒక్కరికి కూడా బీసీలకు అవకాశం ఇవ్వక పోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చొరువ తీసుకొని మిగిలిన 3 కమిషనర్ పోస్టులను బీసీలకే కేటాయించాలని ఆర్.కృష్ణయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# శుభం గ్రాండ్ ఎసి బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవం..



**ప్రజావినికిడి,(కొత్తపేట):** సోమవారం రోజు ఆర్కేపురంలో శుభం గ్రాండ్ ఎసి బ్యాంకెట్ హాల్ నూతన ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది.అనంతరం వారి చేతుల మీదుగా బ్యాంకేట్ హాల్ ప్రారంభించారు. మరియు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు నాయకులు వెంకట్ రెడ్డి,తోట మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.








# హైట్ విషయంలో చిన్నతనంలోనే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా..

ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు ఎంచుకుంటూ దూసుకుపోతున్నారు. హీరోలతో సమానంగా క్యారెక్టర్ ఉండే కథలను ఎంపిక చేసుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది తమ నటనతో ఎన్నో అవార్డ్స్ కూడా సొంతం చేసుకున్నారు. కొంతమంది హీరోయిన్స్ కెరీర్ బిగినింగ్ లోనే చాలెంజింగ్ పాత్రలు చేస్తూ మెప్పిస్తున్నారు. ఈ మధ్యకాలంలో యంగ్ హీరోయిన్స్ చాలా మంది కంటెంట్ ఉన్న సినిమాలు ఎంచుకుంటూ దూసుకుపోతున్నారు. రీసెంట్ గా ఓ బ్యూటీ చేసిన రెండు సినిమాలతో మంచి విజయాలను అందుకుంది. రీసెంట్ గా ఈ యంగ్ బ్యూటీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంది విజయాన్ని అందుకుంది. అయితే చాలా మంది హీరోయిన్స్ లానే తాను కూడా ఎన్నో అవమానాలు, తిరస్కరణలు ఎదుర్కొన్నా అని తెలిపింది. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.? చేసిన రెండు సినిమాలతో భారీ హిట్ అందుకుంది ఈ అమ్మడు. తమిళ్ లో తొలి సినిమాతోనే మంచి హిట్ అందుకుంది. అలాగే ఇప్పుడు తెలుగులోనూ డెబ్యూ సినిమాతో సాలిడ్ హిట్ కొట్టింది. ఆమె ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ ఇవానా. ఈ ముద్దుగుమ్మ చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తమిళ్ లో లవ్ టుడే సినిమాతో పరిచయం అయ్యింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తెలుగులోనూ డబ్ అయ్యి మంచి హిట్ గా నిలిచింది. ఈ సినిమా తర్వాత ఇవానా రీసెంట్ గా సింగిల్ సినిమా చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా ఇటీవలే విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో ఇవానా తన అందంతో పాటు నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమా సక్సెస్ ను ఎంజాయ్ చేస్తుంది ఇవానా. ఇక ఇప్పుడు ఈ చిన్నదానికి తెలుగులో క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇవానా మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. చిన్నతనంలో హైట్ విషయంలో చాలా మంది ఏడిపించేవారు అని తెలిపింది. చిన్నప్పుడు నేను హైట్ తక్కువగా ఉండటంతో చాలా అవమానాలు, రిజక్షన్స్ ఎదుర్కొన్నా. స్కూల్‌లో నన్ను ఫ్రెండ్స్ 'పొట్టి' అని ఏడిపించేవారు అని తెలిపింది. వాళ్ల మాటలు చాలా బాధపెట్టేవి దాంతో నేను చదువు పై పెద్దగా దృష్టి పెట్టలేకపోయాను అని తెలిపింది. ఇక చిన్న వయసునుంచే సినిమాల పై ఇంట్రెస్ట్ ఉండేది అని చెప్పుకొచ్చింది. ఇవానాకు తెలుగులో 'హ్యాపీడేస్' అంటే చాలా ఇష్టమట. ఈ సినిమా సాంగ్స్ తన ఫేవరెట్ అని తెలిపింది అని చెప్పుకొచ్చింది.. అలాగే ఫేవరెట్ హీరో అల్లు అర్జున్. ఆయన డ్యాన్స్‌కి పెద్ద ఫ్యాన్ అని తెలిపింది ఇవానా.ఖ

# సూపర్‌స్టార్ కృష్ణ ఫ్యామిలీ నుంచి మరో హీరో ఎంట్రీ!

%హైదరాబాద్: ఇండస్ట్రీలో వారసత్వంగా హీరోలుగా ఎంట్రీ ఇచ్చి సక్సెస్ అయిన వాళ్లు ఎంతమంది ఉన్నారో.. ఫెయిల్ అయిన వాళ్లు అంతకంటే ఎక్కువ మందే ఉన్నారు. మరికొందరైతే.. హీరోలుగా సక్సెస్ రాకపోవడంతో.. సపోర్టింగ్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. అయితే ఇప్పుడు సూపర్‌స్టార్ కృష్ణ ఫ్యామిలీ నుంచి మరో యువ హీరో ఇండస్ట్రీలో అడుగుపెట్టనున్నాడు అని టాక్ నడుస్తోంది. కృష్ణ పెద్ద కుమారుడు రమేశ్‌బాబు తనయుడు జయకృష్ణ త్వరలోనే హీరోగా ఎంట్రీకి అంతా రెడీ అయిందట.'ఆర్ఎక్స్ 100' ఫేమ్ అజయ్ భూపతి దర్శకత్వంలో జయకృష్ణ ఎంట్రీ ఇవ్వనున్నాడని తెలుస్తోంది. వైజయంతి మూవీస్, ఆనంద్ ఆర్ట్స్ సంయుక్తంగా ప్రాజెక్టును నిర్మించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి జయకృష్ణ ఫోటోషూట్‌లో కూడా పాల్గొన్నారట. యాక్టింగ్‌తో పాటు ఇతర అంశాలపై ఆయన శిక్షణ తీసుకున్నారని సమాచారం.





# 'సూర్య- వెంకీ అట్లూరి' కొత్త సినిమా ప్రారంభం

కోలీవుడ్ హీరో సూర్య, దర్శకుడు వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమా పెట్టాలెక్కింది. సూర్యకు రెట్రో, వెంకీ అట్లూరికి లక్కీ భాస్కర్ చిత్రాలు మంచి విజయాన్ని ఇచ్చాయి. ఇప్పుడు వారిద్దరూ కలిసి ఒక ప్రాజెక్ట్‌ను తాజాగా ప్రారంభించారు. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ దీనిని నిర్మిస్తున్నారు. ఇందులో మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుంది. జీవీ ప్రకాశ్ సంగీతం అందించనున్నారు. హిట్ ఫిల్మ్ 'సార్' (2023) (తమిళంలో 'వాతి'), దుల్కర్ సల్మాన్‌తో 'లక్కీ భాస్కర్' సినిమాల కోసం ఇతర భాషలకు చెందిన హీరోలను ఎంపిక చేసుకున్న దర్శకుడు వెంకీ అట్లూరి.. ఇప్పుడు మళ్లీ తమిళ హీరో సూర్యతో మరో సినిమా ప్లాన్ చేయడం విశేషం. త్వరలో షూటింగ్ ప్రారంభించి వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఈ సినిమా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# ఆ టాలీవుడ్ హీరోయిన్‌తో విశాల్ పెళ్లి!

## ముహూర్తం కూడా ఫిక్స్!

కోలీవుడ్ యాక్షన్ హీరో విశాల్ పెళ్లిపై మళ్లీ రూమర్లు గుప్పుమంటున్నాయి. త్వరలోనే ప్రముఖ హీరోయిన్ తో కలిసి అతను వైవాహిక బంధంలోకి అడుగు పెట్టనున్నట్లు కోలీవుడ్ లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని, పెద్దలు కూడా అంగీకారం తెలిపారని ప్రచారం జరుగుతోంది. త్వరలోనే వీరు తమ పెళ్లిపై అధికారిక ప్రకటన వినిపిస్తారని పలు స్థానిక, ఆంగ్ల పత్రికల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కాగా ఆ మధ్యన నడిగర్ సంఘం భవనం నిర్మించాకే తన పెళ్లి ఉంటుందని గతంలో విశాల్ ప్రకటించాడు. అందుకు తగ్గట్టుగానే ఇటీవలే నడిగర్ సంఘం బిల్డింగ్ నిర్మాణం కూడా పూర్తయింది. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో విశాల్ తన పెళ్లి గురించి మాట్లాడాడు. త్వరలోనే పెళ్లి చేసుకుంటానన్నాడు. నాది ప్రేమ వివాహమేనని.. త్వరలోనే మరిన్ని వివరాలు తెలియజేస్తానని అభిమానులతో చెప్పాడు. ఈ క్రమంలో విశాల్ పెళ్లి వార్తలు మరోసారి గుప్పుమంటున్నాయి. అన్నట్లు ప్రచారంలో ఉన్నట్లు విశాల్ తో ప్రేమలో ఉన్న హీరోయిన్ మరోవరో కాదు కబాలి నటి సాయి ధన్సిక. వీరిద్దరూ వివాహం చేసుకోబోతున్నాడన్న వార్త నిజమేనని విశాల్ సన్నిహితులు కూడా చెబుతున్నారు. ఈ రూమర్లకు బలం చేకూరేలా సోమవారం (మే19) సాయంత్రం సాయి ధన్షిక నటించిన యోగి దా సినిమా కార్యక్రమానికి విశాల్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నాడు. ఈ ఈవెంట్‌లోనే తనతో సాయి ధన్సిక వివాహ ప్రకటన ఉండొచ్చనే వార్తలొస్తున్నాయి. అంటే మరికొన్ని గంటల్లో దీనిపై ఓ క్లారిటీ రానుందన్నమాట. కాగా సాయి ధన్సిక కబాలి సినిమాతో వెండితెరకు పరిచయమైంది. అందులో రజనీకాంత్ కూతురిగా అద్భుతంగా నటించింది. ఆ తర్వాత తెలుగులో తెరకెక్కిన షికారు, అంతిమ తీర్పు, దక్షిణ వంటి చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిందీ అందాల తార. ప్రస్తుతం కోలీవుడ్ లో లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో ఎక్కువగా నటిస్తోంది సాయి ధన్సిక.





# అనారోగ్యం బారిన పడ్డ టాలీవుడ్ హీరోయిన్

అప్పట్లో తెలుగులో పలు సినిమాల్లో హీరోయిన్ గా చేసిన పూనమ్ కౌర్.. ప్రస్తుతం రాజకీయాలు అంటూ తిరుగుతోంది. ఇది కాకుండా ఎప్పుడో ఏదో ట్వీట్ వేస్తూ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూ ఉంటుంది. అలాంటిది ఇప్పుడు తాను అనారోగ్య సమస్యతో బాధపడుతున్నానని, అందువల్లే ఇలా మారిపోయానని చెప్పుకొచ్చింది. తాజాగా ఓ ప్రైవేట్ ఈవెంట్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి పూనమ్ కౌర్.. ఆయనకు ఓ బహుమతిని అందించింది. ఈ మేరకు ఓ ట్వీట్ చేసి.. తన హెల్త్ ప్రాబ్లమ్ గురించి కూడా బయటపెట్టింది. 'గత రెండు రోజులుగా ఫుడ్ ఎలర్జీతో బాధపడుతున్నాను. దీని వల్ల ఫైబ్రోమయాల్జియా అనే వ్యాధి కూడా వచ్చింది. అందుకే శరీరం ఇలా ఉబ్బిపోయింది. యాంటీ బయోటిక్స్ కూడా వాడుతున్నా కదా. అందుకే ఇలా' ?అని పూనమ్ కౌర్ ట్విటర్ లో రాసుకొచ్చింది. పూనమ్ కౌర్ ఎప్పుడూ పవన్ కల్యాణ్, త్రివిక్రమ్ పై సెటైర్స్ వేస్తూ ట్వీట్స్ పెడుతూ ఉంటుంది. ఆ మధ్య మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ లోనూ త్రివిక్రమ్ పై ఫిర్యాదు చేసింది. కానీ ఇదెక్కడ వరకు వచ్చిందో తెలీదు. ప్రస్తుతానికైతే పూనమ్.. నటిగా ఎలాంటి సినిమాలు చేయట్లేదు. కాకపోతే ?అప్పుడప్పుడు వార్తల్లో నిలుస్తూ ఉంటుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613